క్లుప్తంగా

ఆటో కార్మికుల ధర్నా



దేవరకొండలో ధర్నా చేస్తున్న ఆటో డ్రైవర్లు

దేవరకొండ: ఆటో కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శిస్తోందని బుధవారం దేవరకొండ పట్టణంలో ఆటో కార్మికులు, డ్రైవర్లు బస్టాండ్ వద్ద ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆటో కార్మికుల సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ వసతి కల్పించడంపై పునరాలోచించాలని కోరారు. నేడు ఆటో డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పట్టణంలో ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జానిబాబా, జానయ్య, నగేష్, రమేష్, మల్లయ్య, జాని, యాదగిరి, చంద్రు, సుక్యా నాయక్ తదితరులున్నారు.

బుసిరెడ్డి ఫౌండేషన్ సేవలు అభినందనీయం



కొంపల్లిలో వ్యవసాయ కూలీలకు బ్యాగులు పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : నిరుపేద ప్రజల కోసం బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని మండల వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొంపల్లి గ్రామంలోని వ్యవసాయ కూలీలకు బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం క్యారీ బ్యాగులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



వహీద్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి, బుచ్చిరెడ్డి

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన షేక్ వహీద్ అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతిచెందాడు. దీంతో ఎంపీపీ గౌరవ సలహాదారుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డిలు గురువారం వహీద్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. నివాళులర్పించిన వారిలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీను, కోఆప్షన్ సభ్యుడు షేక్ హుస్సేన్, త్రిపురారం పట్టణ అధ్యక్షుడు అనుముల వెంకట్‌రెడ్డి, మజ్జిగపు శ్రీనివాస్‌రెడ్డి, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి సలికంటి బాలకృష్ణ, రవి, షేక్ ఇబ్బు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ఏజెన్సీ వద్ద మహిళల బారులు



భారత్ గ్యాస్ ఏజెన్సీ ఎదుట మహిళలు

నిడమనూరు: మండల కేంద్రంలోని భారత్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద గ్యాస్ బుధవారం మహిళలు బారులుదీరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా గ్యాస్ సిలిండర్ రూ.500 లకే ఇస్తుందని వారంతా గ్యాస్ ఏజెన్సీ వద్ద క్యూ కట్టారు. గ్యాస్ బుక్‌తో పాటు ఆధార్, రేషన్ కార్డు వివరాలను నమోదు చేయించడానికి మహిళలు భారీగా వచ్చారు. గ్యాస్ కంపెనీ నుంచి కానీ, ప్రభుత్వం నుంచి కానీ తమకు సబ్సిడీకి సంబంధించి విధివిధానాలు, ఎలాంటి ఆదేశాలు రాలేదని గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు మహిళలకు చెప్పి, వివరాలు నమోదు చేసుకుని పంపిస్తున్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న నాగేశ్వరరావు, నాగరాజు

తిరుమలగిరి (నాగార్జునసాగర్) : తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన కాసిమళ్ల జానమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు పగడాల సైదులు ఆ కుటుంబానికి తన మిత్రుల ద్వారా రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సింగం నాగేశ్వరరావు, కాసిమళ్ల నాగరాజు ఉన్నారు.

గతుకుల రోడ్లతో అవస్థలు !

- ప్రమాదాలకు గురవుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు



కంకరతేలి అధ్వానంగా ఉన్న చెక్కోలం తండా -పిల్లిగుండ్లతండా రోడ్డు



గుంతలమయంగా మారిన డొక్కలబావితండా-నేతాపురం రోడ్డు

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని డొక్కలబావితండా-నేతాపురం రోడ్డు అధ్వానంగా మారడంతో ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. అడుగుకో గుంత ఏర్పడడంతో రహదారిపై ప్రయాణం ప్రాణసంకటంగా మారింది. మిర్యాలగూడ పట్టణంతో పాటు, నిడమనూరు మండలంలో ప్రసిద్ధిగాంచిన కోటమైసమ్మ ఆలయం, దామరచర్ల మండలంలోని బంగారు మైసమ్మ ఆలయానికి వెళ్లాలంటే ఈ దారిగుండా వెళ్లాల్సి ఉంటుంది. తిరుమలగిరి, నిడమనూరు, అడవిదేవులపల్లి మండలాలకు చెందిన వారు కూడా ఈ దారిగుండానే ప్రయాణించాల్సి ఉంటుంది. రోడ్డు దెబ్బతినడంతో ఈ దారి గుండా ప్రయాణించే వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు ప్రస్తుతం వరి నాట్ల సీజన్ కావడంతో కూలీలను పరిమితికి మించి వాహనాల్లో ఎక్కించుకుని ఈ దారిగుండానే ప్రయాణిస్తున్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు జంకుతున్నారు. రాత్రివేళల్లో ఈ దారిగుండా ప్రయాణించే వాహనదారులు ప్రమాదాలకు గురైన సంఘటనలు కూడా లేకపోలేదు.

యల్లాపురంతండా-పిల్లిగుండ్లతండా రోడ్డు కూడా అదే దుస్థితి

తిరుమలగిరి మండలంలోని యల్లాపురంతండా నుంచి పిల్లిగుండ్లతండాకు వెళ్లే రహదారి పూర్తిగా దెబ్బతిని కంకరతేలింది. చింతలపాలెం, గోడుమడక, నెల్లికల్లు, ఎర్రచెరువుతండా, జాల్‌తండా, బట్టువెంకన్నబావి తండా గ్రామాల ప్రజలు తిరుమలగిరి మండల కేంద్రానికి రావాలంటే ఈ దారి గుండానే రావాలి. నాగార్జునసాగర్‌కు వెళ్లేవారు కూడా ఈ దారిగుండానే వెళ్తారు. రోడ్డు పూర్తిగా కంకరతేలి ప్రమాదాలు జరుగుతున్నా ఆర్అండ్‌బీ శాఖ అధికారులు పట్టించుకోకవడం లేదు. సంబంధిత అధికారులు ఇకనైనా స్పందించి రోడ్డుకు మరమత్తులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి



డొక్కలబావితండా-నేతాపురం రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు ఇంకా అధ్వానంగా తయారైంది. వర్షాలు వచ్చినప్పుడు గుంతల్లో నీరు చేరి గుంతలు కనపడడం లేదు. దీంతో ఈ రోడ్డు పై ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

-కృష్ణానాయక్, డొక్కలబావితండా

ప్రమాదాలకు గురవుతున్నాం



యల్లాపురంతండా-పిల్లిగుండ్లతండా రోడ్డు గుంతలమయంగా మారి కంకరతేలి ఉండడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. కొన్ని నెలలుగా పరిస్థితి ఇలాగే ఉన్నా పట్టించుకున్న నాథుడు లేడు. నాగార్జున సాగర్‌కు వెళ్లాలన్నా, తిరుమలగిరి మండల కేంద్రానికి రావాలన్నా ఈ దారి నుంచే వెళ్లాలి. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

-జటావత్‌రాజు నాయక్, పిల్లిగుండ్లతండా

ఆలయ అభివృద్ధికి కృషి

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



ఎమ్మెల్యే బాలునాయక్‌ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

దేవరకొండ: పట్టణంలోని శ్రీగోదా సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని శ్రీగోదా సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ నిర్మాణం పూర్తి చేసేందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, దొడ్డి అశోక్, శిరందాసు కృష్ణయ్య, వడ్త్య దేవేందర్‌నాయక్, పానుగంటి మల్లయ్య, నక్క వెంకటేష్, పున్న వెంకటేశ్వర్లు, దామోదర్, బెజవాడ నరేందర్, చీదెళ్ల వెంకటేశ్వర్లు, పాపానాయక్ తదితరులున్నారు.

పోలింగ్ స్టేషన్ల వివరాలు సేకరించాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీరాములు

దేవరకొండ: త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ స్టేషన్ల ఏర్పాటులో అధికారులు పూర్తిస్థాయి వివరాలు సేకరించాలని దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు అధికారులకు సూచించారు. బుధవారం దేవరకొండ ఎంపీడీఓ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని ఎంపీడీఓలు, తహసీల్దార్లు, సర్వేయర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 17వ తేదీలోగా పోలింగ్ స్టేషన్ల మార్పులు, చేర్పులకు సంబంధించి నివేదికలు సిద్ధం చేయాలన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2కిలో మీటర్ల కంటే ఎక్కువ దూరం లేకుండా పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఒక్కో ప్రాంతంలో రెండు పోలింగ్ స్టేషన్లు ఉండే విధంగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. తుది నివేదికను 18న కలెక్టర్‌కు అందించనున్నట్లు ఆర్డీఓ తెలిపారు.

మెరుగైన వసతులు కల్పించాలి



సమావేశంలో పాల్గొన్న జిల్లా మానిటరింగ్ సభ్యులు, కేజీబీవీ సిబ్బంది

వేములపల్లి: కేజీబీవీల్లో చదువుతున్న విద్యార్థినులకు మెరుగైన వసతులు కల్పించాలని విద్యాశాఖ జిల్లా మానిటరింగ్ బృందం హెడ్ బూరుగు రమేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలను విద్యాశాఖ జిల్లా మానిటరింగ్ బృందం సభ్యులు సందర్శించారు. విద్యాలయంలో బాలికలకు అందిస్తున్న భోజనం, పరిశుభ్రత, తరగతి గది బోధన, విద్యార్థుల ప్రవర్తన, పాఠశాల రికార్డుల నిర్వహణను, వారు నిర్వహిస్తున్న పరీక్షలను, విద్యార్థుల గ్రేడ్‌ల నమోదు వంటి విషయాలను పరిశీలించారు. అనంతరం విద్యాలయ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పాఠశాలలో అన్ని నిబంధనల ప్రకారం నిర్వహించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బృందం సభ్యులు గుడిపాటి కోటయ్య, ఉపేందర్, అఫ్జల్ షరీఫ్, కొండకింది శ్రీను, రాధిక, హేమనాయక్, అనురాధ, శైలజ, పోకల వెంకటేశ్వర్లు, బాబ్లా నాయక్, చంద్రశేఖర్, ఇస్మాయిల్, అంజయ్య, వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారిని వసంతకుమారి, సిబ్బంది సునీత, జ్యోతి, అనూష, జ్యోత్స్న, సునీత, కల్పన, తిరుపతమ్మ, పరమేశ్వరి, లలిత, శిరీష, భవాని, అరుణ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న తపాలా ఉద్యోగుల సమ్మె



హాలియాలో సమ్మె చేస్తున్న పోస్టల్ ఉద్యోగులు



డిండి: సమ్మె చేస్తున్న ఉద్యోగులు

హాలియా : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బుధవారం హాలియా పట్టణంలో తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా తపాలా ఉద్యోగులు మాట్లాడుతూ తమకు ఎనిమిది గంటల పని దినాలు కల్పించాలని, పెన్షన్ మంజూరు చేయాలని, అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేసి ఆర్థిక ఉన్నతి కల్పించాలని కోరారు. కమలేష్ చంద్ర కమిటీ సిఫారసు చేసిన బంచింగ్‌ను అమలు పర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీవీ రమణారావు, శ్రీనివాస్‌రెడ్డి, గార్లపాటి శ్రీనివాస్, సబితా, జావిద్, రామేశ్వరి, అన్వర్, సైదులు, బీపీఎంఎస్, ఏబీపీఎంఎస్ తదితరులు ఉన్నారు.

రెండో రోజు తపాలా సిబ్బంది సమ్మె

నిడమనూరు: దేశ వ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో భాగంగా నిడమనూరు మండల కేంద్రంలో గ్రామీణ తపాలా సేవకులు బుధవారం రెండో రోజు నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. తమ 13 డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో నరేష్, ప్రసాద్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, జానకమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

డిండి: తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం డిండి మండల కేంద్రంలో రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీడీఎస్‌లకు 5 గంటల పనికి సెకండ్ టీఆర్‌పీఏ ఇవ్వాలన్నారు. గ్రూప్ ఇన్సూరెన్స్ కవరేజ్ రూ.5 లక్షలకు పెంచుతూ ఇన్సెంటీవ్ కమీషన్ పద్ధతిని రద్దు చేసి జీడీఎస్ పరిధిలో జరిగే ప్రతి పనిని వర్క్‌లోడ్‌లోకి తీసుకోవాని కోరారు. డిపార్ట్‌మెంట్ కాంట్రిబ్యూషన్ 3 శాతం నుంచి 10 వరకు పెంచాలన్నారు. ఈ సమ్మెలో పసుపులేటి శ్రీనివాసులు, చంద్రశేఖ్, జగతాచారి, సుందరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారం విధిగా అందించాలి



మాట్లాడుతున్న డీడబ్ల్యూఓ కృష్ణవేణి

దేవరకొండ: అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు విధిగా పోషకాహారం అందించాలని డీడబ్ల్యూఓ(డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్) కృష్ణవేణి అన్నారు. బుధవారం చందంపేట మండలం పోలేపల్లి రైతువేదికలో నిర్వహించిన దేవరకొండ, చందంపేట, నేరేడుగొమ్ము, డిండి మండలాల ఐసీడీఎస్ ప్రాజెక్టుల సిబ్బంది సమావేశంలో ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లల్లో పోషణస్థాయిలు పెంపొందించాలని అన్నారు. సమయానుకూలంగా అంగన్‌వాడీ కేంద్రాలను తెరిచి ఉంచాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల ఎత్తు, బరువును ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అనంతరం బేటీ బచావో-బేటీ పడావో, సఖి కార్యక్రమంపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఇన్‌చార్జ్ సీడీపీఓ ఖతీజాబేగం, సూపర్‌వైజర్లు ఎస్.రాధ, ఎం.రేణుక, చిట్టెమ్మ, విజయలక్ష్మి, మేరి, సత్యవతి, శోభ, ప్రసన్న, అంగన్‌వాడీ టీచర్లు తదితరులున్నారు.

జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న మాథ్యూస్

పెదఅడిశర్లపల్లి: మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను రెవరెండ్.పి.ఆర్ మాథ్యూస్ పాస్టర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపోటములతో సంబంధం లేకుండా స్నేహపూర్వకంగా పోటీల్లో పాల్గొనాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వంగాల వెంకట్‌రెడ్డి, వడ్లపల్లి శేఖర్‌రెడ్డి, వీరమళ్ల సతీష్‌కుమార్, బొల్లు గోవింద్ యాదవ్, రమావత్ శ్రీనునాయక్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు విడియాల రామయ్య, చిరంజీవి, నెర్మటి సతీష్‌రెడ్డి, కళ్యాణ్, శివకుమార్, ప్రకాశ్, దయాకర్, సుందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

కొండమల్లేపల్లి : రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉంటుందని నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ కోఆర్డినేటర్ రమావత్ సేవానాయక్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిరుద్యోగుల కోరిక మేరకు తెలంగాణలో జెన్‌కో రాత పరీక్షలు వాయిదా వేసినట్లు తెలిపారు. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు చెప్పారు.

కేజీబీవీ భవన నిర్మాణాన్ని పూర్తిచేయాలి



కలెక్టర్ కార్యాలయంలో జేసీకి వినతి పత్రాన్ని అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అడవిదేవులపల్లి: అడవిదేవులపల్లి మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయ భవనాన్ని వెంటనే పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేష్, శంకర్ కోరారు. ఈ మేరకు బుధవారం వారు నల్లగొండలోని అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.2.70 కోట్ల వ్యయంతో చేపడుతున్న కేజీబీవీ భవన నిర్మాణ పనులు 80శాతం మేర పూర్తయ్యాయన్నారు. నూతన భవనం పూర్తికాకపోవడంతో ఇందులో చదువుతున్న 250 మంది విద్యార్థినులకు సరిపడా బాత్ రూమ్‌లు, నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే పెండింగ్ పనులు పూర్తి చేయించి విద్యార్థినులను కనీస వసతులు కల్పించి ఇబ్బందులు కలుగకుండా చూడాలని విన్నవించారు. వారి వెంట ఆ సంఘం నాయకులు కుర్రా సైదానాయక్, వీరన్న, సంపత్, ఆనంద్, తరుణ్ తదితరులున్నారు.

జర్నలిస్టుపై దాడి చేసిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ: హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో జర్నలిస్టుపై దాడికి పాల్పడిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌పై చర్యలు తీసుకోవాలని టీడబ్ల్యూజేఎఫ్ నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఖాజా హమీదొద్దీన్, జిల్లా అధ్యక్షుడు అయూబ్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ సెక్రటేరియట్‌లో జర్నలిస్టు సిద్దిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి గల్లా పట్టుకొని దాడి చేసి చంపేస్తానని బెదిరించాడని, ఎమ్మెల్యేపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

హామీలు అమలు చేయాలి

రామగిరి(నల్లగొండ): గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో జరిగిన ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చిన విధంగా అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించి కనీస వేతనం అమలు చేయాలన్నారు. కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐలు సమక్రంగా చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి, ఎండీ. సయ్యద్, కేఎస్ రెడ్డి, నూనె వెంకటేశ్వర్లు, దోటి వెంకన్న, వెంకటరావు, వెంకటేశ్వర్లు, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ



మిర్యాలగూడ టౌన్ : పడి పూజా మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, శంకర్‌నాయక్



అయ్యప్పస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని అద్దంకి-నార్కట్‌పల్లి బైపాస్ రోడ్డులో గల ఓ కన్వెన్షన్ హాల్‌లో బీఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజా మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. కేరళ సంప్రదాయ పద్ధతుల్లో గురుస్వామి శ్రీను పూజలు నిర్వహించారు. గజల్ శ్రీనివాస్ అయ్యప్ప భజన కార్యక్రమంతోపాటు పాటలు ఆకట్టుకున్నాయి. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. డీసీసీ కార్యదర్శి చిలుకూరి బాలు, కౌన్సిలర్లు బండి యాదగిరిరెడ్డి, మంత్రాల రుణాల్‌రెడ్డి, దేశిడి శేఖర్‌రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, రవినాయక్, పందిరి అనిత, గార్లపాటి శేఖర్‌రెడ్డి, ఎరెడ్ల వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, కాశయ్య, అబ్బాస్, పోదిల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

మిర్యాలగూడ: మిర్యాలగూడ పట్టణంలోని అశోక్ నగర్ కాలనీలో గల అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం నిర్వహించిన అయ్యప్ప స్వాముల మండల పూజలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి అభిషేకం చేశారు. కార్యక్రమంలో అడవిదేవులపల్లి, దామరచర్ల జెడ్పీటీసీలు కుర్ర సేవ్యానాయక్, ఆంగోతు లలిత హాతీరాంనాయక్, రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అన్నభీమోజు నాగార్జునచారి, అయ్యప్పస్వామి ఆలయ శాశ్వత చైర్మన్ ముక్కపాటి వెంకటేశ్వర్‌రావు, మాశెట్టి శ్రీనివాస్‌నాయుడు, గుడిపాటి నవీన్, రాము పాల్గొన్నారు.

కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులు అమలు చేయాలి



పెద్దవూరలో సమ్మె చేస్తున్న జీడీఎస్‌లు

పెద్దవూర: కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను అమలు చేయాలని జీడీఎస్((గ్రామీణ డాక్ సేవక్) సంఘం జిల్లా బాధ్యుడు ఎండీ. జానిమియా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12వ తేదీ నుంచి చేపడుతున్న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా పెద్దవూర మండల కేంద్రంలోని సబ్ పోస్టాఫీస్ ముందు జీడీఎస్‌లు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బ్రిటిష్ చట్టాన్ని అమలు పరుస్తూ 125 సంవత్సరాల నుంచి గ్రామీణ డాక్ సేవక్‌లను పనిచేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీడీఎస్‌లను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీడీఎస్‌లు మల్లేశ్వరి, ఎస్.శ్రీనివాస్, సమరసింహారెడ్డి, అనంతశర్మ, సందీప్, లోకేష్, మాధవి, భానుమతి పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి నివాళి



వెంకటయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్

వేములపల్లి: వేములపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకటయ్య బుధవారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, ఎంపీపీ పుట్టల సునీతతో కలిసి వెంకటయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు అమిరెడ్డి రాంరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ పుట్టల శ్రీనివాస్, తంగెళ్ల సత్తిరెడ్డి, పుట్టల పెదవెంకన్న, చల్లబొట్ల శ్రీనివాస్‌రెడ్డి, పుట్టల శ్రీను, గురవయ్య, వెంకట్‌రెడ్డి, శ్రీను, సైదులు, వినోద్ పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి అభిషేకం



అభిషేకం నిర్వహిస్తున్న గురుస్వాములు

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి చిట్టెడి ప్రభాకర్‌రెడ్డి, రెడ్డిమళ్ల శ్రీనివాస్, గోవర్ధన్‌రెడ్డి, గణేశ్, చేరిపల్లి గోపికృష్ణ, స్వాతి ప్రియ, అమ్మనబోలు యాదయ్య, శ్రీదేవి, అయ్యప్ప మాలధారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలి



కొత్తనందికొండలో వేరుశనగ పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారి నరేష్

అడవిదేవులపల్లి : ప్రస్తుతం నీటి లభ్యత లేనందున రైతులు పెసర, మినుము వంటి ఆరుతడి పంటలు వేసుకోవాలని వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి రావుల నరేష్ సూచించారు. బుధవారం అడవిదేవులపల్లి మండలంలోని కొత్తనందికొండ గ్రామంలో వేరుశనగ పంటను పరిశీలించి మాట్లాడారు. నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకం పొందిన రైతులు రైతు బంధు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆయన వెంట ఏఈఓ మహేష్‌నాయక్, రైతులు స్వామి, దేశ్యానాయక్, తదితరులున్నారు.

వేతనాలు చెల్లించాలని వినతి

నాగార్జునసాగర్: నాలుగు నెలల వేతనాలు, పీఆర్సీ బకాయిలు చెల్లించాలని నందికొండ మున్సిపాలిటీ ఔట్‌సోర్సింగ్ పారిశుద్ధ్యకార్మికులు బుధవారం కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. రెక్కాడితేనే డొక్కాడే తమకు ఇళ్ల అద్దెలు చెల్లించలేక, షాపులలో అప్పులు పెరిగి కుటుంబ జీవనం దుర్భరంగా మారిందన్నారు. ప్రతి నెల సకాలంలో జీతాలు అందేలా చూడాలని కోరారు.